## పోడు భూముల పట్టాల పంపిణీకి సర్వం సిద్ధం

### నర్సాపూర్ ఆర్డీఓ శ్రీనివాసులు

**నర్సాపూర్, జూన్ 1, ప్రభాతవార్త:** రాష్ట్రంలో గిరిజనుల పోడు భూముల సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం చేపట్టిన పోడుభూముల పట్టాలను త్వరలో పంపిణీ చేయనున్నట్లు నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ డివిజన్ ఆర్డీఓగా పని చేసి బదిలీపై వచ్చిన నర్సాపూర్ ఆర్డీఓగా పదవీబాధ్యతలు చేపట్టిన వి.శ్రీనివాసులు గురువారం నర్సాపూర్ పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. అటవీ రెవెన్యు శాఖలకు సంబందించిన భూముల పరిష్కారానికి జాయింట్ సర్వే నిర్వహించి హద్దులు ఏర్పాటు చేసి సమస్యను శాశ్వతంగా తొలిగిస్తామని ఆయన తెలిపారు. ఎవ్వరైనా ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. నర్సాపూర్ పట్టణ శివారులో ఎంతో విలువైన ప్రభుత్వ భూముల చుట్టు బౌండరీలు ఏర్పాటు చేసి బ్లూ కలర్ బోర్డులను ఏర్పాటు చేస్తామని అన్నారు. ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండి వారికి అవసరమైన సేవలను అందిస్తానని నర్సాపూర్ ఆర్డీఓ వి.శ్రీనివాసులు తెలిపారు.



మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

## దశాబ్ది ఉత్సవాలను జయవంతం చేసుకుందాం : ఎంపిడిఓ

**ఝరాసంగం, జూన్ 1, ప్రభాతవార్త:** ఈ నెల 2వ తేదీ నుంచి 22వ తారీఖు వరకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం, దశాబ్ది ఉత్సవాలను ఘనంగా జరుపుకోవాలని ఎంపిడిఓ మండల అధికారులకు, ప్రజాప్రతినిధులకు సూచించారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మొదటి రోజైన శుక్రవారం జండా ఆవిష్కరణ, అమరులకు నివాళులు అర్పించాలని సూచించారు. రెండవ రోజైన జూన్ 3న రైత దినోత్సవంగా జరుపుకోవాలని, కర్షకులతోకలిసి సహపంక్తి భోజనాలు చేయాలని పేర్కొన్నారు. 4న సురక్షా దినోత్సవం, పోలీసు శాఖ కార్యక్రమాలు ఉంటాయన్నారు. 5న తెలంగాణ విద్యుత్ విజయోత్సవం, 6న, పారిశ్రామిక ఉత్సవం, 7న సాగునీటి దినోత్సవం, 8న చెరువుల పండగ,సాంస్కృతిక హేల, కట్టలపై భోజనాలు చేయాలన్నారు. 9న తెలంగాణ సంక్షేమ సంబురాలు, 10తెలంగాణ సుపరిపాలన దినోత్సవం, 11న సాహిత్య దినోత్సవం, 12న పోలీసు శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ రన్, 13న మహిళా సంక్షేమ దినోత్సవం, మహిళా ఉద్యోగులకు సన్మానాలు, 14న వైద్యఆరోగ్య దినోత్సవం తదితర కార్యక్రమాలను ఘనంగా జరుపుకోవాలని ఎంపిడిఓ అధికారులకు, ప్రజాప్రతినిధులకు సూచించారు.



అంబేద్కర్ చౌరస్తాలో లారీల కోసం పడిగాపులు కాస్తున్న ఆయా గ్రామాల రైతులు

## నర్సాపూర్‌లో లారీల కోసం రైతుల పడిగాపులు

**నర్సాపూర్, జూన్ 1, ప్రభాతవార్త:** రైతులు పండించిన ధాన్యం అమ్ముకోవడానికి గాను ఆయా గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యంను సంచుల్లోనింపి లారీల కోసం రైతన్నలు నర్సాపూర్ అంబేద్కర్ చౌరస్తాలో పడిగాపులు కాస్తున్నారు.కాగా నర్సాపూర్ చౌరస్తాలో రెవెన్యు, రవాణా, పోలీసు అధికారుల ఉండి లారీలు వెల్తున్న వాటిని గమనించి ఆ లారీలను ఆపి అత్యవసరమున్న ఈ గ్రామాల్లోకి వరిధాన్యం కొనుగోలు కేంద్రాలకు తరిలిస్తున్నారు. ఈ లారీల కోసం నర్సాపూర్ నియోజక వర్గంలోని చిలిపిచెడ్ మండలంలోని ఫైజాబాద్,గౌతాపూర్,శివ్వంపేట మండలం శభాష్‌పల్లి, నర్సాపూర్ మండలంలోని కాజిపేట, పెద్దచింతకుంట, కోనాపూర్ తదితర గ్రామాల నుండి సుమారు 50 మంది రైతులు లారీల కోసం గత నాలుగు రోజుల నుండి నర్సాపూర్ చౌరస్తాలో పడిగాపులు కాస్తున్నారు.రోజులు గడుస్తున్నా అధికారులు లారీలను పంపడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం ను ఉంచగా సుమారు 20 రోజులు గడిచి తర్వాత తూకం వేశారన్నారు. అనంతరం తూకం వేసి సంచుల్లో ధాన్యం నింపి లారీల లేక ధాన్యం కేంద్రాల్లోనే ఉన్నాయని తెలిపారు. తూకం వేసిన ధాన్నాన్ని తరిలించడం కోసం లారీలను తీసుకెళదామని నర్సాపూర్ వచ్చి లారీల కోసం నాలుగు రోజుల పాటు పడిగాపులు పడుతున్నా ఇంతవరకు లారీలను పంపడం లేదని వారు వాపోయారు. ఇప్పటి కైనా అధికారుల స్పందించి లారీలను ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తరిలించి మా వరి ధాన్యం ను తీసుకెళ్లాలని ఆ యా గ్రామాల రైతులు కోరుతున్నారు.

## దళిత బంధు దుకాణాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్



దళిత బంధుతో ఏర్పాటు చేసిన దుకాణాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ దృశ్యం

**పాపన్నపేట, జూన్ 1, ప్రభాతవార్త:** మండలంలోని అబ్లాపూర్ గ్రామంలో దళిత బంధు పథకంలో ఏర్పాటు చేసుకున్న శ్రీ దుర్గ భవాని ట్రేడర్స్ దుకాణాన్ని జిల్లా కలెక్టర్ రాజర్షిషా గురువారం ఆకస్మింకగా పరిశీలించారు. గ్రామానికి చెందిన కొమ్మిగారి కిష్టయ్య దళిత బంధు పథకంలో ట్రేడర్స్ దుకాణాన్ని ప్రారంభించుకుని నిర్వహిస్తున్నారు. సదరు దుకాణాన్ని జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడీతో కలిసి జిల్లా కలెక్టర్ దుకాణాన్ని సందర్శించి దుకాణ దారుడికి పలు సూచనలు, సలహాలు అందచేశారు. దళిత బంధు పథకంలో ఏర్పాటు చేసుకున్న దుకాణంతో ఆర్థికంగా స్థిరపడేట్లు, తోటి వారికి ఆదర్శంగా ఉండాలని కలెక్టర్ కిష్టయ్యకు సూచించారు.

## నేడు గజ్వేల్‌కు మంత్రి హరీష్‌రావు రాక

### -ఎఫ్‌డిసి చైర్మన్ ప్రతాప్‌రెడ్డి

**గజ్వేల్, జూన్ 1 (ప్రభాతవార్త):** రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు ఈనెల 2వ తేదీ శుక్రవారం గజ్వేల్‌కు రానున్నట్లు రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి తెలిపారు. గురువారం గజ్వేల్‌లోని సిఎం క్యాంపు కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ మంత్రి హరీష్‌రావు జన్మదినం సందర్భంగా గజ్వేల్ నియోజకవర్గ పరిధిలోని వివిధ మండలాలకు చెందిన 60 మంది దివ్యాంగులకు తన ఆధ్వర్యంలో మంత్రి చేతులమీదుగా మూడు చక్రాల వాహనాలను అందజేయడం జరుగుతుందన్నారు. అనంతరం గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని వివిధ కుల సంఘాలకు మంజూరు చేసిన స్థలాల పట్టాలను మంత్రి చేతులమీదుగా పంపిణీ చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ మాదాసు శ్రీనివాస్, రాష్ట్ర రైతు కౌన్సిల్ సభ్యుడు దేవి రవీందర్, మండల పార్టీ అధ్యక్షుడు బెండె మధు, పట్టణ అధ్యక్షుడు నవాజ్‌మీరా, వేలూరి వెంకట్‌రెడ్డి, పనగట్ల శ్రీనివాస్‌గౌడ్, బాబుల్‌రెడ్డి, నూనె కుమార్‌యాదవ్, సతీష్‌చారి, జెడ్‌పిటిసి మంగమ్మరాంచంద్రం, పిఎసిఎస్ వైస్ చైర్మన్ అమరేందర్, గుంటుకు రాజు, అత్తెల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు ఎరువులపై అవగాహన అవసరం

**కొండపాక, జూన్ 1, ప్రభాతవార్త** రైతులు నకిలి విత్తనాలు, ఎరువుల వాడి మోసపోకుండా కాపాడాల్సిన ఆవసరం వ్యవసాయ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాల్సి ఉంది. వాన కాలం సాగు పనులు రైతులు మొదలు పెట్టడానికి సిద్దమవుతున్నారు. వర్షాలు కురువగానే దుక్కులు దున్ని వివిధ రకాల పంటలు వేయడానికి సమయత్తం అవుతున్నారు. రైతుల డిమాండ్‌కు తగ్గట్లుగా యూరియా, డిఏపీ, పోటాష్, ఎస్ఎస్‌పి, కాంప్లేక్స్ ఎరువులను సీజన్‌కు ముందుగానే సిద్దంగా ఉంచాల్సిన ఆవసరం ఉంది. రైతుల అమయకత్వాన్ని, అవసరాన్ని అసరగా చేసుకొని ఇదే అదనుగా భావించి దళారులు నకిలి విత్తనాలను, నకిలి ఎరువులను రైతులకు అంటగట్టి ఆధిక లాభలు పొందడానికి వ్యాపారులు నానా రకాల అడ్డదారులు వెతుకుతు ఉంటారు. నకిలి విత్తనాలు, ఎరువులు విక్రయించకుండా ప్రభుత్వం గట్టి నిఘాను ఏర్పాటు చేసి వ్యవసాయ శాఖ, పోలీసు అధికారుల సమన్వయంతో పెస్టిసైడ్స్ అండ్ పెర్టిలైజర్స్ దుకాణల మిద నిఘాను ఏర్పాటు చేసి రైతులను దళారుల చేతిలో మోసపోకుండా కాపాడాల్సిన బాధ్యత వ్యవసాయ శాఖ అధికారుల పై ఉంది. మరి కొంత మంది రైతులు నకిలి విత్తనాలు, ఎరువులు వాడితే వేసిన పంలులు పండక చేసిన అప్పులు తీరే మార్గంలేక కుటుంబన్ని పోషించే మార్గంలేక ఆత్మహత్యలకు పాల్పడ సంఘటనలు కూడా ఉన్నాయి.

# పంద్రాగస్టులోపు రైలు ట్రయల్ రన్ వచ్చేలా చూడాలి

## యుద్ధప్రాతిపదికన రైల్వే ట్రాక్ పనులు పూర్తి చేయాలి : మంత్రి తన్నీరు హరీష్‌రావు



రైల్వే లైన్ పనులు పరిశీలిస్తున్న మంత్రి హరీష్‌రావు, కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** సిద్దిపేటకు తొందరలోనే రైతు కూత వచ్చేలా యుద్దప్రాతిపదికన రైల్వే ట్రాక్ పనులు పూర్తి చేయాలని మంత్రి తన్నీరు హరీష్‌రావు రైల్వే అధికారులకు సూచించారు. సిద్దిపేట శివారు మందపల్లి నుంచి రైల్వే ట్రాక్ లైన్ పనులను గురువారం జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్, రైల్వే అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రైల్వే ట్రాక్ నిర్మాణ పనుల్లో జాప్యం జరగొద్దని పనుల వేగం పెంచాలన్నారు. పంద్రాగస్టులోపు సిద్దిపేటలో రైలు ట్రయల్ రన్ ఉంటుందన్నారు. రైల్వే సేఫ్టీ అధికారులు ట్రయల్ రన్ నిర్వహిస్తారని తెలిపారు.సిద్దిపేట-సిరిసిల్ల రైల్వే లైన్ నిర్మాణ పనులకు రూ.500 కోట్లు కేటాయింపు చేసినట్లు తెలిపారు. టెండర్ల ప్ర క్రియ పూర్తి చేయడం జరిగిం దని వారం రోజుల్లో సిద్దిపేట,సిరిసిల్ల రైల్వే లైన్ పనులు ప్రారంభించడం జరుగుతుంద న్నారు. మనోహరాబాద్ నుంచి కొత్తపల్లి వరకు 151.4 కిలో మీటర్ల మేర రైల్వే లైన్ పను లు ఉన్నాయన్నారు. మనోహరాబాద్ నుంచి గజ్వేల్ వరకు 32 కిలో మీటర్ల రైల్వే లైన్ పనులు పూర్తి చేయడం జరిగిందన్నారు. అలాగే గజ్వేల్-దుద్దెడ వరకు 32.1 కిలో మీటరు సైతం ట్రాక్ నిర్మాణం పూర్తి చేయడం జరిగిందన్నారు. దుద్దెడ-సిద్దిపేట-సిరిసిల్ల 48.65 కిలో మీటర్ల ట్రాక్ నిర్మాణ పనులు పురోగతితో శరవేగంగా జరుగుతున్నాయన్నా రు. దుద్దెడ-సిద్దిపేట రైల్వే స్టేషన్ వరకూ రైల్వే ట్రాక్ దాదాపు పూర్తి చేసినట్లు తెలిపారు. సిద్దిపేట-సిరిసిల్ల నుంచి కొత్తపల్లి వరకు 38.6 కిలో మీటర్ల రైల్వే ట్రాక్ పనులు చేపటాల్సి ఉందన్నారు. దుద్దెడ నుంచి సిద్దిపేట వరకు ట్రాక్ నిర్మాణ పనులు పూర్తియి మరో 60 రోజులలో సిద్దిపేట రైల్వే స్టేషన్ వరకూ రైల్వే సేఫ్టీ అధికారుల అధ్వర్యంలో ట్రయల్ రన్ నిర్వహణ చేయడం జరుగుతుందన్నారు. అయన వెంట రైల్వే శాఖ డిప్యూటీ చీఫ్ ఇంజనీర్ సంతోష్‌కుమార్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సోమరాజు, జనార్దన్ బాబు, అర్డీఓ రమేష్‌బాబు తదితరులు ఉన్నారు.

# అథ్లెటిక్ రన్నింగ్ ట్రాక్, సింథటిక్ టర్ఫ్ ఏర్పాటు

## మంత్రి తన్నీరు హరీష్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** అంతర్జాతీయ ప్రమాణాలతో 5 వరుసల అథ్లెటిక్ రన్నింగ్ ట్రాక్, సి ంథటిక్ టర్ఫ్ ఏర్పాటు కావడంతో క్రీడా ప్రాంగణం రూపురేఖలు మారాయని రాష్ట్ర అర్థిక, అరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల పాఠశాల, బాలికల జూనియర్ కళాశాల మైదానంలో నిర్మితమవుతున్న 5 వరుసల అథ్లెటిక్ రన్నింగ్ ట్రాక్, సింథటిక్ ట్రాక్, గ్రీన్ టర్ఫ్ ప్లే గ్రౌండు సుందరీకరణ పనులను గురువారం అయన అకస్మికంగా పర్యవేక్షించారు. ప్లాట్ ఫామ్, పెయింటింగ్, గేటు, గ్రౌండ్ లెవలింగ్, స్కూల్, కళాశాల బోర్డింగ్, మైదాన కార్నర్‌లో ప్లే గ్రౌండు, చుట్టూ సుందరీకరణ పనులు వేగవంతం చేయాలన్నారు. ఈ విద్యా సంవత్సరంలోనే ప్రారంభమయ్యేలా చూడాలని అధికారులు, కాంట్రాక్టరును అదేశించారు. విద్యార్థులతో పాటు ఉదయం, సాయంత్రం ప్రజలకు ఈ సింథటిక్ వాకింగ్ ట్రాక్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. వాలీబాల్, పుట్ బాల్ అడేందుకు వీలుగా రన్నింగ్ ట్రాక్ మధ్యలో గ్రీన్ టర్ఫ్ తయారైందన్నారు. ట్రాక్ చుట్టూ సిట్టింగ్ గ్యాలరీ ఏర్పాటు చేయాలన్నారు. అయన వెంట సుడా చైర్మన్ మారెడ్డి రవీందర్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, బిఆర్ఎస్‌వి జిల్లా అధ్యక్షులు మెరుగు మహేష్ తదితరులు ఉన్నారు.



కార్నర్ ప్లే గ్రౌండ్ సుందరీకరణ పనులను పరిశీలిస్తున్న మంత్రి హరీష్‌రావు

### సిద్దిపేట టూ సికింద్రాబాద్ నూతన డీలక్స్ బస్సు సీర్వసుల ప్రారంభం

పెరుగుతున్న అవసరాలు, ప్రజా సౌకర్యార్థం ప్రయాణీకులను తమ గమ్య స్థానాలకు క్షేమంగా చేర వేయడంతో పాటు రద్దీకి అనుగుణంగా నూతన డీలక్స్ సర్వీస్ బస్సులను అందుబాటులోకి తీసుకవచ్చినట్లు మంత్రి తన్నీరు హరీష్‌రావు తెలిపారు. సిద్దిపేట నుంచి సికింద్రాబాద్‌కు రాకపోకలు సాగించే ప్రయాణీకులు అందరూ అధునాతన బస్సు సౌకర్యాన్ని వినియోగించుకొని తక్కువ సమయంలో గమ్యస్థానం చేరుకునే బస్సులో ప్రయాణించి ప్రయాణ అనుభూతిని పొందాలన్నారు. జిల్లా కేంద్రంలో గురువారం సిద్దిపేట అర్టీసి డిపో అధ్వర్యంలో సిద్దిపేట నుంచి సికి ంద్రాబాద్‌కు 7 నూతన డీలక్స్ సర్వీసు బస్సులను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అర్టీసి సంస్థను కాపాడేందుకు అర్టీసి కార్మికుల జీతాల పెంపునకు సిఎం కెసిఆర్ కృషి చేస్తున్నారని తెలిపారు. 150 కోట్లు ఇస్తేనే అర్టీసి కార్మికుల జీతాలు ఇచ్చే పరిస్థితి నెలకొందన్నారు. అర్టీసి సంస్థను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో సుడా చైర్మన్ మారెడ్డి రవీందర్‌రెడ్డి, రాజనర్సు, అర్టీసి అధికారులు తదితరులు పాల్గొన్నారు. కాగా హరీష్‌రావుకు శ్రేయోభిలాషి సేవా ట్రస్ట్ అధ్వర్యంలో వ్యవస్థాపక అధ్యక్షులు విష్ణు జగతి మంత్రి జన్మదినం సందర్భంగా సిద్దిపేట నియోజకవర్గంలోని 138 ప్రాథమిక ఉన్నత పాఠశాలలకు క్రికెట్ కిట్లను అందజేశారు. దామోదరచారి తెలుగు నుంచి ఇంగ్లీష్ అనువాదం చేసిన వివిధ పుస్తకాలను మంత్రికి అందజేశారు. కాగా క్యాంపు కార్యాలయంలో నియోజక వర్గంలోని 80 మంది లబ్దిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను మంత్రి చేతుల మీదుగా పంపిణీ చేశారు.

# పని చేసేవాళ్లకే పదవులు అనే నినాదమే ఆయుధమా..!



నియమాక పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే క్రాంతికిరణ్

## అసంతృప్తి వాదానికి చెక్ పెట్టినట్లేనా..?

## పార్టీ క్రమశిక్షణ చర్యలో భాగమేనేమో మరీ..!!

## టేక్మాల్ మండల రాజకీయాలు రసవత్తరం

**టేక్మాల్, జూన్ 1 ప్రభాతవార్త:** అందోల్ నియోజకవర్గంలోని టేక్మాల్ మండల బిఆర్ఎస్ పార్టీలో అసంతృప్తి రాగం అలపిస్తునే ఉంది. కాగా పార్టీ కార్యక్రమలకు, ఎమ్మెల్యే క్రాంతికిరణ్ హాజరయ్యే కార్యక్రమాలకు సైతం దూరంగా ఉంటూ వారి రాగాన్ని పెంచుకుంటు వెళ్తున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు ఆదేశాల మేరకు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశాలను జారిచేశారు. అందులో భాగంగానే అసంతృప్తి వర్గంతో నియోజకవర్గ భాద్యులచే మాట్లాడించిన ఫలితం లేక పోయింది. మండల ఆత్మీసమ్మేళనం రోజున యూసుఫ్ తన అసంతృప్తి వర్గంతో ప్రత్యేక సమావేశమవ్వడం పార్టీ పటిష్టతకు భంగం కల్గించడమేనంటూ, సభవేధిక పైనే పార్టీ ద్రోహులతో జాగ్రత్తగా ఉండాలని పార్టీతో పదవులు పొంది పార్టీ పటిష్టతకు పాటు పడకుండా అడ్డదిడ్డంగా వ్యవహరిస్తున్నారంటూ హట్ కామెంట్ చేశారు. అయిన వారు స్పందిచక పోవడంతో టేక్మాల్ మండల రైతు సమన్వయ కమిటీ అధ్యక్షుని కొనసాగుతున్న శ్రీధారాచారిని తొలగించి నూతనంగా మండల రైతు సమన్వయ కమిటీ అధ్యక్ష పదవీని సైతం అచ్చన్నపల్లి సూర్య రాజాగౌడ్‌ను ఎమ్మెల్యే క్రాంతికిరణ్ నియమించారు. పార్టీ పటిష్టతకు, ఎప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండే నాయకులకే పదవులు ఉండాలనే ఉద్దేశ్యంతోనే ఆపదవీని కట్టబెట్టినట్లు తెలుస్తోంది. ఈ చర్య పార్టీ క్రమశిక్షణ చర్యలో భాగమేనేమో మరీ అని మండలంలో నాయకులు అనుకుంటున్నారు. పార్టీ ఒకరి వెంట రాదని, మనమే పార్టీ వెంట వెళ్లాని పార్టీ ఆదేశాలను అనుసారించాలని అగ్రనాయకులు సూచిస్తున్నారు.

### అసంతృప్తి వాదానికి చెక్ పెట్టినట్లేనా..?

అనుకునే లోపు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీష్‌రావును అసంతృప్తి వర్గం వెళ్లి కలిసి టేక్మాల్ మండల రైతు సమన్వయ కమిటీ అధ్యక్ష పదవీ తొలగింపుపై వివరించడంతో తిరిగి ఆపదవీని శ్రీధారాచారికి ఇవ్వాలని ఓ వినతి పత్రం రాసి వెళ్లిన వారందరు సంతకాలు చేసి మంత్రికి అందజేశారు. మండల పరిస్థితులను వివరించినట్లు తెలిసింది. టేక్మాల్ మండలంలో 29 గ్రామ పంచాయి తీలున్నాయి. అందులో 5, గ్రామ పంచాయితీల సర్పంచ్‌లు అసంతృప్తి వర్గంలో కనిపిస్తున్నారు. వీరు గ్రామ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాలు జరుపుకున్నారు. మండల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాలకు హాజరు కాలేదు. వీరిని ఎవరో కొందరు స్వార్ధ రాజకీయాల కోసమే వాడుకుంటున్నారని అప్పుడు వారి పెత్తనంలో చేసింది ఏమిటో మరీ పలువురు కార్యకర్తలు పొలిటికల్ కామెంట్లు చేసుకుంటున్నారు. అధికార పార్టీలో అసంతృప్తి రాగం ఎప్పటికి చల్లరదేమో..ఎన్నికలు రానే లేదు అప్పుడే ఎన్నికల వేడి రాజుకుంటుంది. దీంతో అధికార పార్టీలో టేక్మాల్ మండల రాజకీయం రసవత్తరంగా మారుతొంది.

# వాల్టా చట్టానికి తూట్లు పొడుస్తున్న అక్రమార్కులు

## చెరువులు, కుంటల నుండి నల్ల మట్టి తరలింపు.. అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలి

**ములుగు, జూన్ 1 (ప్రభాతవార్త):** గ్రామాల్లోని చెరువులు, కుంటల నుండి నల్ల మట్టిని అక్రమంగా తరలించి కొందరు అక్రమార్కులు వాల్టా చట్టానికి తూట్లు పొడుస్తూ సొమ్ము చేసుకుంటున్నారని ములుగు పిఎసిఎస్ వైస్ చైర్మన్ కుక్కల నరేష్‌గౌడ్, తునికిబొల్లారం గ్రామస్తులు పేర్కొన్నారు. గురువారం ములుగు తహసీల్దార్ ప్రవీణ్‌రెడ్డికి అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మైసమ్మగూడెం (సూరారం) గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ములుగు మండలం తునికిబొల్లారం గ్రామంలో ఒక ఎకరం పొలం ఖరీదు చేసి దాని చుట్టూరా కాంపౌండ్ వాల్ ఏర్పాటు చేసుకొని రైతు ముసుగులో గ్రామ సమీపంలోని అయ్యప్ప చెరువు, నాగుల చెరువులో నుండి సుమారు 4వేల టిప్పర్ల నల్ల మట్టిని తరలించి నిల్వ చేసినట్లు తెలిపారు. నిల్వ చేసిన నల్ల మట్టిని రాత్రి వేళల్లో హైద్రాబాద్‌కు తరలిస్తూ లక్షల్లో సొమ్ము చేసుకొని రైతుల నోట్లో మట్టి కొడుతున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు పొలాల్లో పోసుకోవలసిన మట్టిని అక్రమంగా నిలువచేసి అమ్ముకోవడం ఏమిటని ప్రశ్నించారు. అక్రమంగా మట్టిని తరలిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకొని రైతులకు న్యాయం చేయాలని వారు కోరారు. ఈ విషయంపై తహసీల్దార్ స్పందిస్తూ రైతులు, గ్రామస్తులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సంబంధిత చెరువులను పరిశీలించి మట్టిని తరలిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మధుసూదన్‌రెడ్డి, కృష్ణారెడ్డి, మహేష్, బాబుగౌడ్ తదితరులు ఉన్నారు.





చెరువులో నుండి నల్ల మట్టిని తరలించిన దృశ్యం, తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న రైతులు, గ్రామస్తులు



ఎంఐజి కాలనీలో బస్తీ దవఖానను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే, కార్పొరేటర్‌లు దృశ్యం

## ఎంఐజి కాలనీలో బస్తీ దవఖానా ప్రారంభం

**రామచంద్రాపురం, జూన్ 1, ప్రభాతవార్త:** భరతీ నగర్ డివిజన్ పరిధిలోని ఎంఐజి కాలనీలో గురువారం బస్తీ దవఖానాను ప్రభుత్వ విప్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరేకపూడి గాంధీ, డివిజన్ కార్పొరేటర్ సింధు ఆదర్శ్‌రెడ్డి, జిల్లా మెడికల్ అధికారి వెంకటేశ్వర్‌రావులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, కార్పొరేటర్‌లు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టిందని గుర్తు చేశారు. వైద్య రంగంలో తెలంగాణ భారతదేశానికే ఆదర్శంగా నిలుస్తోందని ఆనందం వ్యక్తం చేశారు. బస్తా, పల్లె దవఖానాల ఏర్పాటుతో సామాన్య ప్రజలు తమ ఊరు, కాలనీల్లోనే వైద్య అందుకుంటూ ఆరోగ్యంగా జీవిస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ దవఖానాల్లో మందుల కొరతకు ఆస్కారమే ఉండదని భరోసా ఇచ్చారు. జిల్లా వైద్య అధికారి వెంకటేశ్వర్‌రావు మాట్లాడుతూ 59 రకాల వైద్య పరీక్షలకు సదుపాయం కల్పిస్తున్నామన్నారు. ప్రయివేటు ఆసుపత్రుల్లో వైద్యం కొరకు లక్ష్యలు వెచ్చించకుండా ప్రభుత్వ ఆసుపత్రుల్లో చికిత్సలు అందుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ జిల్లా వైద్య అధికారి సృజన, డిప్యూటీ కమీషనర్ వెంకన్న, మాజీ కౌన్సిలర్ మోహన్ గౌడ్, నాగమణి, బిఆర్ఎస్ ఎంఐజి అధ్యక్షులు భాస్కర్ ముదిరాజ్, మహిళా అధ్యక్షురాలు జ్యోతి, వార్డు సభ్యులు లీలావతి, చిన్న, వెంకట్‌రావు, వెంకట్‌రెడ్డి, రాకేష్, మహిళ సంఘాల నాయకురాలు రాణి, శ్రీలత, శ్రీదేవి, లక్ష్మి, స్వరూప, సొసైటీ అధ్యక్షులు బాలయ్య, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 3న రైతు దినోత్సవ కార్యక్రమాలు

### -జిల్లా కలెక్టర్ రాజర్షిషా



అధికారులకు సూచనలు ఇస్తున్న కలెక్టర్ రాజర్షిషా

**కొల్చారం, జూన్1 ప్రభాతవార్త:**రాష్ట్రావతరణ దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 3న జిల్లాలోని 76 రైతు వేదికల్లో రైతు దినోత్సవ కార్యక్రమాలు పెద్దపెత్తున చేపడుతున్నామని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. గురువారం కొల్చారం మండలం పోతంశెట్టిపల్లిలోని రైతు వేదికలో రైతు దినోత్సవ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారులు, ఏఈవోలతో మాట్లాడుతూ వేదిక పరిసర ప్రాంతాలను శుభ్రపరిచి మామిడి తోరణాలు, పువ్వులు, విద్యుత్ దీపాలతో మూడు రోజుల పాటు అద్భుతంగా అలంకరించాలన్నారు. వేదిక ప్రాంగణంలో ఉన్న ధాన్యాన్ని వెంటనే తూకం వేసి మిల్లులకు తరలించాలని, పరిసర ప్రాంతాలను శుభ్రపరిచి, దుమ్ము లేకుండా నీళ్లు చల్లి, ముగ్గులు వేయాలన్నారు. రైతు వేదిక ప్రాంగణాల్లోనూ, హాలు లోపల వ్యవసాయ రంగంలో సాధించిన విజయాలపై ప్లెక్సీలు, పోస్టర్లు ఏర్పాటు చేయాలన్నారు. సభలో రైతుబంధు సమితి నాయకులు, సర్పంచులు, జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, మండలాధ్యక్షులు, పాక్స్ చైర్మన్లు, వ్యవసాయ, ఉద్యాన అధికారులతో పాటు మండల స్థాయిలోని వివిధ శాఖల అధికారులు పాల్గొనేలా అందరిని ఆహ్వానించాలని సూచించారు. సభలో ఉచిత విద్యుత్, సాగునీరు, రైతుబంధు, రైతుభీమా, తదితర పథకాల గురించి వివరించడంతో పాటు వ్యవసాయ రంగంలో సాధించిన ప్రగతిపై ప్రచురించిన కరపత్రాలు పంపిణీ చేయాలన్నారు. అభ్యుదయ రైతులు, రైతుభీమా పొందిన లబ్ధిదారులతో మాట్లాడించాలన్నారు. కార్యక్రమం అనంతరం ఎలాంటి ఇబ్బందులు లేకుండా సహపంక్తి భోజనాలకు ఏర్పాట్లు చేయాలన్నారు.

## రాష్ట్రావతరణ వేడుకల ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాజర్షిషా

**మెదక్ అర్బన్, జూన్1 ప్రభాతవార్త:** శుక్రవారం కలెక్టరేట్ ఆవరణలో నిర్వహించబోయే రాష్ట్రావతరణ వేడుకల ఏర్పాట్లను, వేదికను, వివిధ శాఖలు ఏర్పాటు చేయబోయే స్టాల్స్, ప్రేక్షకులు కూర్చునే గ్యాలరీ ప్రాంతాలను ఇంచార్జి ఎస్పీ సింధు శర్మ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, జిల్లా అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ రాజర్షిషా పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర పశు సంవర్ధక, మత్స్య, పాడి అభివృద్ధి శాఖా మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ సరిగ్గా ఉదయం 9 గంటలకు జాతీయ పతాకావిష్కరణ గావించిన అనంతరం పోలీసుల నుండి గౌవర వందనం స్వీకరించి, జిల్లాలో అమలు జరుగుచున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారన్నారు. ఆ తరువాత అమరవీరుల కుటుంబ సభ్యులకు సన్మానం, ప్రశంసా పత్రాల ప్రధానం, వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను సందర్శించి లబ్ధిదారులకు రుణాలు పంపిణీ చేస్తారని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులచే సాంస్కృతిక ప్రదర్శనలు ఏర్పాటు చేయవలసిందిగా డీఈవోకు సూచించారు. ఈ కార్యక్రమాలన్ని సజావుగా జరిగేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు.



రాష్ట్రావతరణ వేడుకల ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్

# ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత

**- విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి**
**- ప్రాచీన గుడులకు ఆధునికతతో అభివృద్ధి... భక్తులకు సకల సౌకర్యాలు...**



ఆలయాలకు సంబంధించిన వివరాలు పరిశీలిస్తున్న మంత్రి



పురాతన ఆలయంలో పూజలు చేస్తున్న విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి

**రంగారెడ్డిజిల్లా, హైదరాబాద్, జూన్ 1, (ప్రభాతవార్త) :**
తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా దేవాలయాల అభివృద్ధికి శ్రీకారం చుట్టడం జరిగిందని మంత్రి సబితాఇంద్రారెడ్డి అన్నారు. బ్రహ్మణుల సంక్షేమానికే పెద్దపీట, మహేశ్వరం నియోజకవర్గం పురాతన దేవాలయాలకు మహర్ధశ రెండు విడుతలుగా మంజూరు అయిన సుమారు 8 కోట్ల నిధులతో అభివృద్ధి. తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలోని జన్నాయిగూడ శ్రీ లక్ష్మీనర్సింహ్మా స్వామి ఆలయ అభివృద్ధికి కోటి రూపాయలు నిధులు మంజూరు చేసిన సందర్భంగా చేపట్టవలసిన పనులను గురువారం నాడు మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అధికారులకు పలు సూచనలు సలహాలు అందించారు. అనంతరం మంత్రి సబితా ఇంద్రారెడ్డి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు నియోజకవర్గ ప్రజల తరుపున ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ సహకారంతో మహేశ్వరం నియోజకవర్గ అతి పురాతనమైన ఆలయాలకు మహర్ధశ పట్టనుందన్నారు. ఇప్పటికే నియోజకవర్గ కేంద్రంలోని శివగంగా దేవాలయం, తుక్కుగూడ మున్సిపాలిటీ ఫాబ్ సీటి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం, ఆర్‌కెపురం డివిజన్‌లోని ఖిలా మైసమ్మ దేవాలయానికి, బాలాపూర్‌లో గల వేణుగోపాలస్వామి మందిరానికి, జిల్లెలగూడ శ్రీ వెంకటేశ్వర స్వామి గుడులకు కోటి రూపాయల చొప్పున మంజూరు అయిన విషయం తెలిసిందే. అదేవిధంగా గట్‌పల్లి శ్రీ వీరంజనేయ స్వామి మందిరానికి కోటి రూపాయలు, ఉప్పగడ్డ తండా శ్రీ సేవాలాల్ మహారాజ్ గుడికి కోటి రూపాయల చొప్పున నిధులు విడుదల అయ్యాయి. ఆయా దేవాలయాలలో మౌళిక సదుపాయాల కల్పనకు, భక్తుల సౌకర్యాలకు ఈ నిదులు వినియోగించనున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలోని అన్ని దేవాలయాల్లో ధూప, దీప, నైవేద్యాలు జరిగేలా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. దేశంలోనే ఎక్కడా లేనివిధంగా యాదాద్రి టెంపుల్‌ను పునర్నిర్మాణం చేసి భక్తులకు అందుబాటులోకి తెచ్చిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ గారికే దక్కుతుందని అన్నారు.. నియోజకవర్గంలోని అతి పురాతనమైన దేవాలయాల అభివృద్ధికి కోరిన వెంటనే నిదులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్‌కు నియోజకవర్గంలోని 8 ప్రాచీన దేవాలయాల్లో కోట్ల రూపాయల నిధులతో మౌళిక సదుపాయాల కల్పన, ఇతర పనులు చేపట్టనున్నట్లు మంత్రి తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్, తెలంగాణ రాష్ట్రంలో అన్ని మతాలకు, కులాలకు సమాన ప్రాధాన్యత ఇస్తూ అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. బ్రాహ్మణ పరిషత్ భవనాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రి కేసీఆర్ బ్రహ్మణులకు అనేక వరాలు ఇచ్చారన్నారు.

## నాగారం మున్సిపాలిటీని అభివృద్ధి చేయడమే లక్ష్యం




మున్సిపల్ సాదారణ సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి

**కీసర, జూన్1, ప్రభాతవార్తః**
నాగారం మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో సాదారణ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ 41 లక్షలతో 20 వార్డులలో వివిద అభివృద్ధి పనులకు, శానిటేషన్ విభాగం ద్వారా 20 వార్డులలో నిర్వహించు పారిశుద్ధ్య కార్యక్రమాలకు కేటాయించడం జరిగిందన్నారు. 40 లక్షల రూపాయలతో మున్సిపల్ వాహనముల నిర్వహణ, ఆఫీసు నిర్వహణకు ఖర్చు చేయడం జరుగుతుందన్నారు. 2023=24 సంవత్సరానికి అవుట్ సోర్సింగ్ సిబ్బంది యొక్క జీత భత్యాలకు 4 కోట్ల 80 లక్షల రూపాయలకు ఆమోదం తెలపడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బండారి మల్లేష్ యాదవ్, ఇంఛార్జి కమీషనర్ చంద్రశేఖర్, కౌన్సిలర్లు ఎలిజాల నాగేష్, గోక కళావతి, బుదవరం తురువెంగళ లక్ష్మి, అన్నంరాజు లావణ్య శ్రీనివాస్, కౌకుట్ల అనంతరెడ్డి, గూడూరు సబిత అంజనేయులుగౌడ్, కౌకుట్ల మమత క్రిష్ణరెడ్డి, కొమిరెల్లి అనిత సుధాకర్‌రెడ్డి, కొట్టె దివ్య దయాకర్, ర్యాల ప్రియాంక, రేణుక మోకు జగన్‌మోహన్‌రెడ్డి, బిజ్జ శ్రీనివాస్‌గౌడ్, మాదిరెడ్డి వెంకట్‌రెడ్డి, బుదనాపురం శ్రీనివాస్, పంగ హరిబాబు, సుర్వి శ్రీనివాస్‌గౌడ్, అన్నంరాజు సుమిత్ర, కో ఆప్షన్ మెంబర్లు అశోక్‌గౌడ్, స్వప్న, ఆదం షఫిక్, ఎండి రఫియా తదితరులు పాల్గొన్నారు.

## ధ్వజస్తంభం ప్రతిష్ఠాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే



పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్

**ధారుర్ జూన్1, ప్రభాతవార్త :**
ధారుర్ మండల కేంద్రంలోని సీతారామ లక్ష్మణ ఆంజనేయస్వామి గ్రామ నాభిశిల (బొడ్రాయి) ధ్వజ స్తంభ ప్రతిష్టాపన మహోత్సవలలో వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ పాల్గొని ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ధ్వజస్తంభం ప్రతిష్టాపన చేయడం శుభసూచకం అన్నారు. గ్రామంలోని రైతులు, ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సుజాత వేణుగోపాల్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు రాజు నాయక్, మాజీ అధ్యక్షుడు వేణుగోపాల్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సంతోష్, గ్రామపెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

## మారెపల్లిలో అంగరంగ వైభవంగా ధ్వజస్థంభ ప్రతిష్ఠాపన



ధ్వజస్థంబము ప్రతిష్టాపనలో పాల్గొన్న గ్రామస్థులు

**పెద్దేముల్, జూన్ 1, ప్రభాతవార్త:**
పెద్దేముల్ మండలం మారెపల్లిలోని శ్రీ ఆంజనేయస్వామి దేవాలయ ప్రాంగణంలో గురువారం ధ్వజస్థంభ ప్రతిష్టాపన కార్యాక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ధ్వజస్థంభ ప్రతిష్టాపనను పురస్కరించుకొని శ్రీ ఆంజనేయస్వామి దేవాలయానికి రంగురంగుల విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. గత మూడు రోజుల నుంచి ఆయా గ్రామాల భజన మండలీలచే భజన కార్యక్రమాలు నిర్వహించారు. వేదబ్రహ్మణుల మంత్రోశ్చరణలతో ధ్వజస్థంభ ప్రతిష్టాపన కార్యాక్రమాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. ప్రతిష్టాపన సమయంలో రామలక్ష్మణ జానకీ జైబోలో హనుమాన్‌కీ అనే నినాదాలు చేశారు. ఇట్టి కార్యాక్రమానికి గ్రామస్థులే కాకుండా పరిసర గ్రామాల ప్రజలు ధ్వజస్థంభ ప్రతిష్టాపనను కన్నులారా వీక్షించారు. అనంతరం అన్నదాన కార్యాక్రమం నిర్వహించారు. ధ్వజస్థంభ ప్రతిష్టాపనకు బంధువుల రాకతో మారెపల్లిలో పండుగ వాతవరణం నెలకొంది. ఈ కార్యాక్రమంలో కొమ్ము గోపాల్‌రెడ్డి, పి.వెంకట్‌రెడ్డి, సి.జితేందర్‌రెడ్డి, బసిరెడ్డి, హరిసూధన్‌రెడ్డి, మధుసు ధన్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, కేశవరెడ్డి, వీరారెడ్డి, జమాల్ తదితరులు పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు యం.రమేష్ మహరాజ్, ఎమ్మెల్యే తండ్రి పి.విఠల్‌రెడ్డి, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు జనార్ధన్‌రెడ్డి, మండల బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ఎస్.నారాయన్‌రెడ్డి, మార్కెట్ కమిటి మాజీ వైస్ చైర్మెన్ జితేందర్‌రెడ్డిలకు ఘనంగా సన్మానించారు.

## సిసి రోడ్డు పనులు ప్రారంభించిన రాష్ట్ర హోం మంత్రి



మామిడిపల్లిలో సిమెంట్ రోడ్డును ప్రారంభిస్తున్న రాష్ట్రం హోం శాఖ మంత్రి మహమూద్ ఆలీ

**నందిగామ జూన్1, ప్రభాతవార్త :**
నందిగామ మండలం మామిడిపల్లి గ్రామంలో గురువారం ఆర్ అండ్ బి రోడ్డు నుండి శ్రీరాముల వారి దేవాలయం వరకు సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులను స్థానిక ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్‌తో కలిసి రాష్ట్ర హోంశాఖ మాత్యులు మహమూద్ ఆలీ ప్రారంభించారు. ఈ నిర్మాణ పనులకు కోటి యాభై లక్షలు వెచ్చిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పివైస్ చైర్మన్ ఈట గణేష్, ఉమ్మడి మండలాల మాజీ ఎంపిపి ఎం.శివ శంకర్ గౌడ్, చెగూరు సింగిల్ విండో చైర్మన్ జి.అశోక్, మాజీ చైర్మన్ ఎం.విఠల్, ఎఎంసి మాజీ చైర్మన్ నారాయణ రెడ్డి, శ్రీనివాసులు గూడ సర్పంచ్ చంద్రారెడ్డి, కో ఆప్షన్ సభ్యుడు ఎండి బెగ్, శ్రీధర్, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

**దశాబ్ది ఉత్సవాలకు ముస్తాబైన ప్రభుత్వ కార్యాలయాలు**

**పెద్దేముల్, జూన్ 1, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నేటినుంచి నిర్వహించనున్న దశాబ్ది ఉత్సవాలకు ప్రభుత్వ, పంచాయతీ కార్యాలయాలు ముస్తాబయ్యాయి. దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని మండలంలోని తహసిల్దార్ కార్యాలయం, మండల పరిషత్, రైతు వేదికలు, పంచాయతీ కార్యలయాలు, ప్రాథమిక ఆరోగ్యకేంద్రం, పశువైద్యశాల, పోలీస్ స్టేషన్, ఐకేపి తదితర కార్యాలయాలను రంగురంగుల విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. యావత్ తెలంగాణ రాష్ట్రం గుర్తించుకునేలా దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు కార్యచరణను రూపొందించారు.

**దశాబ్ది ఉత్సవాలను వాడవాడలా ఘనంగా నిర్వహించాలి**
**- చంద్రారెడ్డి పిలుపు**

**శంషాబాద్ జూన్1, ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి ప్రాణాలు పణంగా పెట్టి సాధించుకున్న తెలంగాణ పదేళ్ల పాలనలో కెసిఆర్ నాయకత్వంలో జరిగిన అభివృద్ధిని గడపగడపకు వివరించాలని శంషాబాద్ మండలం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోడిగంటి చంద్రారెడ్డి అన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శంషాబాద్ మండలంలో జరిగిన ప్రతి అభివృద్ధిని ప్రజలకు గుర్తు చేసేలా కార్యచరణ చేపట్టాలని నాయకులకు సూచించారు. షాదీ మూబారాక్, కళ్యాణ లక్ష్మి, దళిత బంధు, పల్లె పట్టణ ప్రగతి కింద జరిగిన అభివృద్ధి పనులను ప్లెక్సీల రూపంలో పొందుపరిచి ఆయా గ్రామాల పట్టణాల ప్రధాన కూడలిలో ఏర్పాటు చేయాలని అన్నారు. అదేవిధంగా ప్రతి విద్యార్థి చదువుకోవాలని లక్ష్యంతో మన ఊరు -మనబడి కార్యక్రమం చేపట్టినట్లు రేపటి నుంచి ప్రారంభం కానున్న మన ఊరు -మనబడి కార్యక్రమాలను విజయవంతం చేయాలని చంద్రారెడ్డి కోరారు. రాష్ట్రంలో ప్రతి మండల కేంద్రానికి మంజూరైన జూనియర్ కళాశాలలు, నియోజకవర్గ కేంద్రంలో డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ప్రతి గ్రామాన, మండల, పట్టణ కేంద్రాల్లో బిఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరించి అమరవీరులకు నివాళులర్పించి దశాబ్ది ఉత్సవాలను ప్రారంభించాలని పేర్కొన్నారు. 20 రోజుల పాటు జరగనున్న ఉత్సవాలలో గ్రామాలలో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రతి గడపకు వివరించి మరోసారి బిఆర్ఎస్ పార్టీని గెలిపించేలా నాయకులు, ప్రతి కార్యకర్త కృషి చేయాలని చంద్రారెడ్డి అన్నారు.

# మంత్రిని విమర్శించే స్థాయి నీది కాదు వీర్లపల్లి

**- వీర్లపల్లి శంకర్ యవ్వారంపై భగ్గుమన్న గౌడన్నలు**
**- కుల వృత్తులను అవమానిస్తే వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ది చెబుతాం**
**- షాద్‌నగర్‌లో వీర్లపల్లి శంకర్ దిష్టిబొమ్మ దగ్ధం**



వీర్లపల్లి శంకర్ దిష్టిబొమ్మ దగ్ధం చేస్తున్న గౌడన్నలు

**షాద్‌నగర్, జూన్ 1, (ప్రభాతవార్త) :**
టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ స్థాయిని మర్చి అహంకారపూరితంగా మాట్లాడుతున్నారని, మంత్రి శ్రీనివాస్ గౌడ్‌ను విమర్శించే స్థాయి నీకు లేదు వీర్లపల్లి శంకర్ అంటూ షాద్‌నగర్ గౌడ సంఘం నాయకులు వీర్లపల్లి యవ్వారంపై విరుచుకుపడ్డారు. మంత్రి శ్రీనివాస్ గౌడ్‌ను మాట్లాడిన తీరుపై బుధవారం వీర్లపల్లి శంకర్ స్థానిక మీడియాతో మాట్లాడే సమయంలో చేసిన కొన్ని వ్యాఖ్యాలపై షాద్‌నగర్ గౌడ సంఘం నాయకులు వ్యతిరేకిస్తు గురువారం షాద్‌నగర్ గౌడ సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నాయకులు పాల్గొని షాద్‌నగర్ నడిబొడ్డున వీర్లపల్లి శంకర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా పలువురు గౌడ సంఘం నాయకులు మాట్లాడుతూ... మంత్రి శ్రీనివాస్‌గౌడ్ పై అనుచిత వ్యాఖ్యాలు చేస్తూ కల్లు తాగిన కోతిలా చిందులు వేస్తున్నాడంటూ విమర్శించారని గౌడ సంఘం నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గౌడ కులస్తులకు ముఖ్యమైన కల్లు వృతిని అవమానించే విధంగా మంత్రిని కోతితో, కల్లుతో పోల్చుతూ మాట్లాడటం భావ్యం కాదని వారు మండి పడ్డారు. వీర్లపల్లి శంకర్ తన స్థాయిని మరిచి కుసంస్కారానికి నిదర్శనంగా నిలుస్తున్నాడని వారు దుయ్యబట్టారు. గౌడన్నలను విమర్శించిన వీర్లపల్లి శంకర్‌కు వచ్చే ఎన్నికల్లో నియోజకవర్గ వ్యాప్తంగా తమ సత్తా ఏమిటో చూపిస్తామని వారు హెచ్చరించారు. రాజకీయ విమర్శలు చేసుకోవచ్చు కాని, కులాలను, కులవృత్తులను అవమానపరిస్తే సహించేది లేదని వారు హెచ్చరించారు. వీర్లపల్లి యవ్వారం కోతికి కొబ్బరి చిప్ప దొరికిట్లు అయ్యిందని, నోటికి ఎంత వసేనత అంత మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కు వెంటనే క్షేమాపణలు చెప్పకపోతే గౌడల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. మంత్రి ఆస్తుల గురించి మాట్లాడిన వీర్లపల్లి శంకర్ మొదట ఏ స్థాయిలో ఉన్నాడో ఓ సారి గుర్తుంచుకోవాలని, ఎవరు ఎలా సంపాదించారో ప్రజలకు అందరికి తెలుసని అన్యాయంగా మాట్లాడితే సహించేది లేదని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు శివరాములుగౌడ్, వన్నాడ ప్రకాష్‌గౌడ్, నాయకులు కట్ట వెంకటేష్‌గౌడ్, ఆశన్నగౌడ్, రజనీకాంత్‌గౌడ్, సర్పంచి రాములుగౌడ్, నక్కల వెంకటేష్‌గౌడ్, రవీందర్‌గౌడ్, రాఘవేందర్‌గౌడ్, కౌన్సిలర్ శ్రీనివాస్‌గౌడ్, శ్రీశైలంగౌడ్, కంది రఘు, నర్సింములు గౌడ్, కుమార్‌గౌడ్, హరికృష్ణగౌడ్, రంగయ్యగౌడ్, యాదయ్య గౌడ్ తదితరులుపాల్గొన్నారు.

# నేటి నుంచి తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు

**-క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డిచే పతాకావిష్కరణ**

**కొడంగల్, జూన్ 1ప్రభాతవార్త**
తెలంగాణా రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు శుక్రవారం నుంచి అంగరంగ వైభవంగా ప్రారంభం కానున్నట్లు ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి వ్యక్తిగత సహాయకులు శ్రీనివాస్ తెలిపారు. తెలంగాణా రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం కొడంగల్ నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి చేతులమీదుగా పతాకావిష్కరణ కార్యక్రమం ఉంటుందన్నారు. అంతకుముందు నియోజకవర్గ పరిధిలో అమరవీరులకు నివాళులర్పిస్తారని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే గారిచే దశాబ్ది ఉత్సవ సందేశాన్ని ప్రజాప్రతినిధుల అద్వర్యంలో పతాక వందనం, దశాబ్ది ఉత్సవ సందేశం ఉంటుందన్నారు. జూన్ 3న తెలంగాణా రైతు దినోత్సవం రాష్ట్ర వ్యవసాయ రంగంలో సాధించిన విజయాలపై కార్యక్రమాలు, రైతులతో సహపంక్తి భోజనాలు ఉంటాయన్నారు. పూజ్ 4న పోలీసు శాఖ వారిచే సురక్షా నోత్సవం, సంభందిత కార్యక్రమాలు, జూన్ 5న తెలంగాణా విద్యుత్ విజయోత్సవం, విద్యుత్ రంటంలో సాధించిన విజయాలపై కార్యక్రమాలు ఉంటాయన్నారు. 6న తెలంగాణా పారిశ్రామిక ప్రగతి ఉత్సవం, 7న సాగునీటి దినోత్సవంపై సభలు, 8న ఊరూరా చెరువుల పండుగ, 9న తెలంగాణా సంక్షేమ సంబురాలు, 10న తెలంగాణా సుపరిపాలనా దినోత్సవం, 11న తెలంగాణా సాహిత్య దినోత్సవం కవి సమ్మేళనాలు, 12న పోలీసు శాఖ అద్వర్యంలో తెలంగాణా రన్, 13న తెలంగాణా మహిళా సంక్షేమ దినోత్సవం, మహిళా ఉద్యోగులకు సన్మానాలు, 14న తెలంగాణా వైద్య, ఆరోగ్య నోత్సవం, 15న తెలంగాణా పల్లె ప్రగతి నత్సవం, 16న తెలంగాణా పట్టణ ప్రగతి నోత్సవం, 17న తెలంగాణా గిరిజనోత్సవం, 18న తెలంగాణా మంచినీళ్ల పండుగ, 19న తెలంగాణా హరితోత్సవం, 20న తెలంగాణా విద్యానోత్సవం, 21న తెలంగాణా అధ్యాత్మిక దినోత్సవం, 22న అమరుల సంస్మరణ తెలంగాణా వ్యాప్తంగా పల్లె పట్టణాలు, నగరాల్లో, విద్యాలయాల్లో అమరులకు శ్రద్దాంజలి తదితర కార్యక్రమాలు ఉంటాయన్నారు.

**తహసీల్దార్ కార్యాలయంలో జాతీయ పతావిష్కరణః**
తెలంగాణా రాష్ట్ర అవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్దానిక తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో శుక్రవారం ఉదయం 9గంటలకు జాతీయ పతావిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తహశీల్దార్ బుచ్చయ్య తెలిపారు. రాష్ట్ర అవిర్భావ దినోత్సవం సందర్భంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో పతాకావిష్కరణ జరుపుకునేందుకు నిర్ణయించినట్లు తహశీల్దార్ తెలిపారు.

# బిఆర్ఎస్ ప్రభుత్వంలో అన్ని వర్గాలకు అన్యాయమే

**-ఏం విజయాలు సాధించారని దశాబ్ది వేడుకలు**
**-కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి**



విలేకరులతో మాట్లాడుతున్న కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి

**కొడంగల్, జూన్ 1ప్రభాతవార్త**
బీఆర్ఎస్ ప్రభుత్వ 9ఏళ్ళ పాలనలో అన్ని వర్గాలకు అన్యాయమే జరిగిందని, ప్రజలను మభ్యపెడుతు 2 సార్లు అధికారాన్ని చేజిక్కించుకున్న సీఎం కేసీఆర్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో మరోసారి అధికార దాహంతో తెలంగాణా రాష్ట్ర అవిర్భావ దశాబ్ది ఉత్సవాల పేరుతో తెలంగాణా సెంటిమెంట్‌ను తెరపైకి తీసుకువస్తున్నాడని కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ ఎనుముల తిరుపతిరెడ్డి పేరొన్నారు. గురువారం ఆయన స్దానిక పీసీసీ రాష్ట్ర అద్యక్షులు రేవంత్‌రెడ్డి స్వగృహంలో విలేకరులతో మాట్లాడుతు తెలంగాణా ఏర్పాటు సమయంలో ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణాను ప్రస్తుతం అప్పుల తెలంగాణాగా మార్చిన ఘనత బీఆర్ఎస్‌కే దక్కుతుందన్నారు. 9 ఏళ్ళ బీఆర్ఎస్ పాలనలో ఏం విజయాలు సాధించారని రాష్ట్ర అవిర్భావ దశాబ్ది ఉత్సవాలు చేస్తారని ధ్వజమెత్తారు. తెలంగాణా రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తానని మాట ఇచ్చి తప్పారని, అంతేగాక దళితులకు మూడు ఎకరాల భూమి ఇస్తామని ప్రకటించి మాట తప్పారని విమర్శించారు. మరోపక్క రైతు రుణమాఫీ, డబుల్‌బెడ్ రూం ఇళ్ళ పథకం ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఎక్కడికక్కడా ప్రభుత్వ భూములను కొల్లగొడుతు ధనార్జనే ధేయంగా బీఆర్ఎస్ పాలన కొనసాగుతున్నదని ఆరోపించారు. ఎన్నికల హామీలను విస్మరించిన బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల్లో విశ్వాసాన్ని కోల్పోతుండడంతోనే ఎలాగైనా మరోసారి అధికారాన్ని చేజిక్కించుకోవాలనే కుట్రలతోనే రాష్ట్ర అవిర్భావ దశాబ్ది ఉత్సవాలకు తెరలేపిందన్నారు. ఎన్ని జిమ్మికుక్కలు చేసినా ఈ సారి ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టడం ఖాయమన్నారు. సమావేశంలో టీపీసీసీ సభ్యులు ఎండీ.యుసుఫ్, కాంగ్రెస్ నాయకులు నందారం ప్రశాంత్, కొడంగల్ నయ్యూం, అనంద్‌రెడ్డి, సోమశేఖర్, దాము, రాము తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదే

**యాచారం, జూన్ 1 ప్రభాతవార్త**
తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియాగాంధీకి కృతజ్ఞతా భావంతో నేడు స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మస్కు నర్సింహ తెలిపారు. గురువారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ఆయన మాట్లాడుతూ జాతీయ జెండా ఆవిష్కరణ అనంతరం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన నిజాం కళాశాల నుండి ప్రారంభం కానున్న భారీ ర్యాలీ ప్రదర్శనలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలనా న్నరు. ఈ సందర్భంగా సోనియాగాంధీకి కృతజ్ఞత సభ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గులాం అక్బర్, వరికుప్పల సుధాకర్, గౌరారం వెంకట్‌రెడ్డి, మోటే శ్రీశైలం, పాండురంగారెడ్డి, బెత జంగయ్య, కోరే జగదీష్‌రావు, చీర శేఖర్, తాండ్ర మహేష్, జంగారెడ్డి, బన్నె జంగయ్య, పాశ్చ జంగయ్య, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మస్కు నర్సింహ

## విద్యా అవగాహన సదస్సును సద్వినియోగం చేసుకోవాలి

**-తెలంగాణా ఉద్యమకారుల ఐక్యవేదిక అధ్యక్షులు శ్రీనివాస్**

**కొడంగల్, జూన్ 1ప్రభాతవార్త**
తెలంగాణా రాష్ట్ర అవిర్బా దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని ఈనెల 4న తెలంగాణా ఉద్యమకారుల ఐక్యవేదిక అద్వర్యంలో నిర్వహించనున్న విద్యా అవగాహన సదస్సును సది ్వనియోగం చేసుకోవాలని తెలంగాణా ఉద్యమకారుల ఐక్యవేదిక అద్యక్షులు ఎర్రన్‌పల్లి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతు తెలంగాణా అవిర్భావ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని తెలంగాణా ఉద్యమకారుల ఐక్యవేదిక అద్వర్యంలో 4న ఆదివారం స్దానిక కేఎస్‌వీ ఫంక్షన్‌హాల్‌లో విద్యా అవగాహన సదస్సును నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి తెలంగాణా బీసీ కమీషన్ మెంబర్ ఎన్.శుభప్రద పటేల్ హాజరుకానున్నారని తెలిపారు. అలాగే పాలమూరు యూనివర్శిటీల ప్రొఫెసర్స్ డాక్టర్.పి.శివకుమార్‌సింగ్, డాక్టర్ ఉదయభానులచేత అక్షరం, ఆరోగ్యం, ఆర్దికం అనే నినాదంతో విద్యార్దుల బంగారు భవిషయత్తు కోసం దిశా నిర్దేశాన్ని అందించే మోటివేషన్ క్లాస్ ఉంటుందన్నారు. అంతేగాక సదస్సులో 10వ తరగతి, ఇంటర్‌లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్దులకు అభినందన సభతో పాటు ఉద్యమకారులకు సన్మాన సభ ఉంటుందన్నారు. ఇందుకుగాను 10వ తరగతి, ఇంటర్ అపై తరగతుల విద్యార్దులు, ఉద్యమకారులు, స్వేరో సంఘాలు, అంబేద్కర్ సంఘాలు, బీసీ, గిరిజన, మైనార్టీ, యువజన సఘాలు, మేధావులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఇండ్లపై నుంచి వెళ్లిన విద్యుత్ వైర్లను తొలగించాలి



గౌడవెల్లిలో సర్పంచ్ సురేందర్ ముదిరాజ్‌కు వినతి పత్రం అందజేస్తున్న గ్రామస్తులు

**మేడ్చల్, జూన్ 1. ప్రభాతవార్త ః**
ప్రమాదకరంగా మారిన విద్యుత్ వైర్లను తొలగించాలని కోరుతూ గౌడవెల్లి గ్రామ ప్రజలు ఆ గ్రామ సర్పంచ్ సురేందర్ ముదిరాజ్, పంచాయతీ కార్యదర్శి క్రాంతిలకు గురువారం వినితి పత్రం అందజేశారు. ఇండ్లపై నుండి విద్యుత్ వైర్లు, హైటెన్షన్ వైర్ల వెళ్లడంతో ఇబ్బందికరంగా మారిందని, ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందోననె పరిస్థితి నెలకొందని ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. వైర్ల వల్ల ఇంటిపైకి వెళ్లలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే వెర్లను తొలగించేలా చర్యలు తీసుకోవాలని సర్పంచ్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు దయానంద్ యాదవ్, మండల మాజీ అధ్యక్షుడు శ్రీనివాస్ రాజు, ఉప సర్పంచ్ పెంటమ్మ, వార్డు సభ్యులు సదానంద్‌గౌడ్, సుదర్శన్‌రెడ్డి, ప్రభాకర్ ముదిరాజ్, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, రజక సంఘం అధ్యక్షుడు ఈగపతి, నాయకులు రవీందర్‌గౌడ్, శివ, శ్రీను, సూరయ్య, దేవేందర్, యాదగిరి, మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

**-బిఆర్ఎస్ యువనాయకుడు పట్నం రినీష్‌రెడ్డి**



బ్యాటింగ్ చేస్తున్న పట్నం రినీష్‌రెడ్డి

**పెద్దేముల్, జూన్ 1, ప్రభాతవార్త:**
క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక ధారుడ్యాన్ని కలిగిస్తాయని బిఆర్ఎస్ యువనాయకుడు, మాజీ మంత్రి మహేందర్‌రెడ్డి తనయుడు పట్నం రినీష్‌రెడ్డి అన్నారు. గురువారం పెద్దేముల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో నిర్వహించిన పట్నం క్రికెట్ టోర్నమెంటును పట్నం రినీష్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్బంగా పట్నం రినీష్‌రెడ్డి మాట్లాడుతూ క్రీడాకారులలో దాగియున్న నైపుణ్యాన్ని వెలికితీసేందుకు క్రీడలు ఎంతో దోహదం చేస్తాయని అన్నారు. అంతేగాకుండా క్రీడలు స్నేహసంబంధాలను బలపరుస్తాయని అన్నారు. గ్రామాలలోని క్రీడాకారులను గుర్తించేందుకే పట్నం క్రికెట్ టోర్నమెంటును నిర్వహిస్తున్నామని అన్నారు. క్రికెట్ టోర్నమెంటులో పాల్గొనెందుకు 40 టీములు దరఖాస్తులు చేసుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎల్‌డిఏ చైర్మెన్ పి.నారాయన్‌రెడ్డి, మండల బిఆర్ఎస్‌పార్టీ మాజీ అధ్యక్షుడు డివై నర్సిములు, యువనాయకుడు రుద్రారం మహిపాల్‌రెడ్డి, మంబాపూర్ యంపిటిసి యాలటి శ్రీనివాస్, ఇందూరు మాజీ సర్పంచ్ ప్రకాష్, మాజీ యంపిటిసి కుర్వ బాల్‌రాజ్, కోటపల్లి బందెన్న, కందనెల్లి సర్వేశ్వర్‌రెడ్డి, మహేందర్ అన్న యువసేన అధ్యక్షుడు యండి.అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

## కారు బైక్ ఢీ

**-పంచాయతీ కార్యదర్శికి తీవ్ర గాయాలు**

**ధారుర్ జూన్1, ప్రభాతవార్త :**
రోడ్డు ప్రమాదంలో పంచాయతీ కార్యదర్శికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన ధారుర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. మండల పరిధిలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద ఈ ఘటన చోటుచేసుకుంది. ధారుర్ వైపు వస్తున్న కారు పంచాయతీ కార్యదర్శి అంజి నాయక్ బైక్‌ను ఢీకొట్టింది. సమాచారం అందుకున్న పోలీసులు బైక్‌పై ప్రయాణిస్తున్న పంచాయతీ కార్యదర్శిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై సంతోష్ కుమార్ తెలిపారు.

## ఘనంగా 6వ వారం జాతర ఉత్సవాలు

**మనూర్, జూన్ 1, ప్రభాతవార్త:** మండలంలోని బోరంచ గ్రామంలో కొలువున్న శ్రీ నల్లపోచమ్మ తల్లి ఆలయంలో జారత ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఆలయంలో ఏడు వారాల జాతర ఉత్సవాలను ప్రతి సంవత్సరం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఇందులో భాగంగా ప్రత గురువారం ఏడు వారాల పాటు నిర్వహించే జారత ఉత్సవాలను తిలకించేందుకు ఉమ్మడి మెదక్ జిల్లా, హైద్రాబాద్ ప్రాంతాల నుంచి, కర్ణాటక, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి భక్తుల ఆలయానికి చేరుకుని అమ్మవారిని దర్శించుకుంటూ ఉంటారు. 7 వారాల జాతర ఉత్సవాల్లో భాగంగా గురువారం 6వ వారం జాతర ఉత్సవాలకు ఆయా ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకోవడంతో ఆలయ పరిసరాలు జనసంద్రంగా మారాయి. ఆలయానికి పెద్ద సంఖ్యలో భక్తులు చేరుకోవడంతో అమ్మవారి దర్శనానికి భక్తులకు ఇబ్బందులు కల్గకుండా క్యూలైన్లను ఏర్పాటు చేశారు. ఆయా ప్రాంతాల నుంచి అమ్మవారి సన్నిదికి చేరుకున్న భక్తులతో ఆలయ అర్చకులు శ్రీకాంత్‌స్వామి, సిద్దుస్వామి, నాగయ్యస్వామి, శ్రీకాంత్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, శేకర్‌లు వేద మంత్రాలు వల్లిస్తూ పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

## ఘనంగా ఉరడమ్మ వగ్రహ ప్రతిష్టాపన

**మనూర్, జూన్ 1, ప్రభాతవార్త:** మండలంలోని పుల్‌కుర్తి గ్రామంలో ఉరడమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన పూజా కార్యక్రమంలో గురువారం వైభవంగా నిర్వహించారు. వేద బ్రాహ్మణులు మంత్రాలు వల్లిస్తూ అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన కొనసాగింది. అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన పూజా కార్యక్రమాలకు నారాయనఖేడ్ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ అధ్యక్షులు విఠల్‌రావు, నారాయణఖేడ్ మండల పార్టీ ఉపాధ్యక్షులు జుర్రు నర్సింలు యాదవ్, స్థానిక ఎంపిటిసి సభ్యులు రాజశేఖర్‌రెడ్డి, గ్రామ ఉప సర్పంచ్ నర్సింహారెడ్డి, వార్డు సభ్యులు ప్రతాప్‌రెడ్డి, ఉత్సవ కార్యక్రమ నిర్వాహకులు పోతుల సంగారెడ్డి, పోతుల మహిపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 6 కోట్లతో కొనసాగుతున్న రోడ్డు నిర్మాణ పనులు



రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

**మనూర్, జూన్ 1, ప్రభాతవార్త:** మండలంలో 6 కోట్ల రూపాయల వ్యయంతో కొనసాగుతున్న డాంబర్ రోడ్డు నిర్మాణ పనులను గురువారం నారాయఖేడ్ శాసన సభ్యులు మహారెడ్డి భూపాల్‌రెడ్డి పరిశీలించారు. నారాయణఖేడ్ పట్టణంలోని పంచగామ కమాన్ నుంచి తుమ్నూర్, రాణాపూర్ గ్రామాల వరకు రోడ్డును నిర్మించేందుకు ప్రభుత్వం నిధులను విడుదల చేసిన విషయం పాఠకులకు విధితమే. త్వరంగా నాణ్యవంగా రోడ్డు నిర్మాణం పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. రోడ్డు నిర్మాణం పనులు పూర్తయితే పలు గ్రామాల ప్రజలు తమ ప్రయాణాలను ప్రశాంతగా, క్షమంగా జరుపుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. మండలాల బిఆర్ఎస్ అధ్యక్షులు విఠల్‌రావు, నారాయణఖేడ్ మండల పార్టీ ఉపాధ్యక్షులు జుర్రు నర్సింలు యాదవ్, కాంట్రాక్టర్ వివారాం సేట్, ఆర్అండ్‌బి అధికారులు పాల్గొన్నారు.

## తుమ్నూర్‌లో అభివృద్ధి పనుల నిర్మాణానికి శ్రీకారం

**మనూర్, జూన్ 1, ప్రభాతవార్త:** మండలంలోని తుమ్నూర్ గ్రామంలో పలు అభివృద్ధి పనుల నిర్మాణానికి గురువారం నారాయణఖేడ్ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి భూమి పూజా కార్యక్రమాలు నిర్వహించి పనుల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. గ్రామంలో 23లక్షల రూపాయలతో వాటర్ ట్యాంక్ నిర్మాణానికి, 30 లక్షలతో (20లక్షలు ఎస్‌డిఎఫ్, 5లక్షలు సిడిపి, 5 లక్షలు ఈజిఎస్ నిధులతో) సిసి రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజా కార్యక్రమాలు నిర్వహించి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి గ్రామం అభివృద్ధి చెందేలా అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయన్నారు. ఎంపిపి అధ్యక్షులు జయశ్రీ మోహన్‌రెడ్డి, ఎంపిటిసి సభ్యులు రాజు, పార్టీ మండల అధ్యక్షులు విఠల్‌రావు, నారాయణఖేడ్ మండల పార్టీ ఉపాధ్యక్షులు జుర్రు నర్సింలు యాదవ్, గ్రామ పార్టీ నాయకులు అశోక్‌రెడ్డి, పిఆర్ ఏఈ బాల్‌లింగం తదితరులు పాల్గొన్నారు.

## జగదీశ్వర్‌ను పరామర్శించిన ఎంపి బిబి పాటిల్



అడికే జగదీశ్వర్‌ను పరామర్శిస్తున్న ఎంపి బిబి పాటిల్ దృశ్యం

**సదాశివపేట, జూన్ 1, ప్రభాతవార్త:** అనారోగ్యంతో ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న వీరశైవ లింగాయత్ సమాజం రాష్ట్ర నాయకులు, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అడికె జగదీశ్వర్‌ను జహీరాబాద్ ఎంపి బిబి పాటిల్ పరామర్శించారు. గురువారం పట్టణంలోని జగదీశ్వర్ నివాసానికి వీరశైవ లింగాయత్ సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి అనిమిశెట్టి జయప్రకాశ్‌తో కలిసి ఎంపి బిబి పాటిల్ చేరుకుని జగదీశ్వర్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర మీడియా ఇంచార్జి శివ, వీరశైవ లింగాయత్ సమాజం ప్రతినిధులు బసవరాజు, శంకర్, రవి తదితరులు పాల్గొన్నారు.

## పుస్తెమెట్టెలు అందజేసిన రాజు

**సదాశివపేట, జూన్ 1, ప్రభాతవార్త:** పేదింటి ఆడబిడ్డ పెళ్లికి బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, పిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ పులిమామిడి రాజు హాజరై నూతన వధువరులు ఆశీర్వదించారు. పట్టణంలోని సిద్దాపూర్ కాలనీకి చెందిన నిరుపేద ఆడబిడ్డ వివాహనం గురువారం ఘనంగా కొనసాగింది. వివాహ వేడుకలకు హాజరైన పులిమామిడి రాజు పెస్తె మెట్టెలు అందించి నూతన వధువరులను ఆశీర్వదించారు. బిఆర్ఎస్ నాయకులు, పిఎంఆర్ యువసేన నాయకులు పాల్గొన్నారు.

## శుభకార్యక్రమాల్లో పాల్గొన్న ఆత్మకూరు నాగేశ్

**సదాశివపేట, జూన్ 1, ప్రభాతవార్త:** మండలంలోని ఆయా గ్రామాలతో పాటు జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలో గురువారం జరిగిన పలు శుభ కార్యక్రమాల్లో బిఆర్ఎస్ నేత ఆత్మకూరు నాగేష్ పాల్గొని కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలుపుతూ నూతన వధువరులను, చిన్నారులను ఆశీర్వదించారు. మండలంలోని ఆత్మకూరు గ్రామానికి చెందిన మెట్టు ప్రభు కుమారుడి వివాహం బక్కప్రభు ఆలయంలో ఘనంగా నిర్వహించారు. మండలంలోని మెలిగిరిపెట్ నివాసి పోలీస్ శివరెడ్డి కుమారుడి పెళ్లి పట్టణ శివారులోని కింగ్స్ గార్డెన్‌లో వైభవంగా కొనసాగింది. మండలంలోని తంగడపల్లి గ్రామానికి చెందిన సురేందర్‌గౌడ్ కుమార్తె పెళ్లి బాలాజీ గార్డెన్‌లో ఘనంగా నిర్వహించారు. ఆయా శుభాకార్యక్రమాల్లో బిఆర్ఎస్ నేత ఆత్మకూరు నాగేష్ పాల్గొని నూతన వధువరులను, చిన్నారులను ఆశీర్వదించి కుటుంబ సభ్యలకు శుభాకాంక్షలు తెలిపారు.

### స్మార్ట్‌వాచ్ బ్రాండ్‌గా ఫైర్‌బోల్ట్

దేశీయ స్మార్ట్ వేరబుల్ బ్రాండ్ ఫైర్‌బోల్ట్ ప్రపంచ స్మార్ట్ వాచ్ మార్కెట్‌లో రెండో స్థానాన్ని దక్కించుకుంది. కౌంటర్ పాయింట్ రిపోర్ట్ క్యూ ప్రకారం ఫైర్‌బోల్ట్ ఇప్పుడు 9శాతం మార్కెట్‌లో భారతదేశ స్థానాన్ని ముందుకు తీసుకువెళుతోంది. ఇది శామ్సంగ్, హువావే వంటి పారిశ్రామి కదిగ్గజాలను అధిగమించింది. ఇది 2020లో స్మార్ట్‌వాచ్ విభాగంలోకి ప్రవేశించిన ఫైర్ ఫైర్‌బోల్ట్‌కు గణనీయమైన విజయాన్ని సూచిస్తోంది.



విలేకరులతో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

## కాంగ్రెస్ కోవర్టులతో జాగ్రత్తగా ఉండాలి

### పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అత్తు

**సిద్దిపేట రూరల్, జూన్ 1, ప్రభాతవార్త:** ఎన్నికలు సమీస్తున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీలో ఉన్న కోవర్టులతో కార్యకర్తలు జాగ్రత్తగా ఉండాలని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.డి.ఇమామ్(అత్తు)అన్నారు. సిద్దిపేటలో అయన గురువారం విలేకరులతో మాట్లాడారు. ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరే నాయకులు, కార్యకర్తలను స్వాగతిస్తామన్నారు. పార్టీలో చేరే వారు పార్టీ పటిష్టత కోసం పని చేయాలన్నారు. కొంత మంది నాయకులు డీసీసీ అధ్యక్షులు, సీనియర్ నాయకులను సంప్రదించకుండా నేరుగా గాంధీభవన్‌లో పార్టీలో చేరి పదవులను పొందేందుకు ప్రయత్నాలు చేస్తున్నారి ఇది మంచి పద్ధతి కాదని అలాంటి నాయకుల పట్ల కార్యకర్తలు జాగ్రత్తగా ఉండాలన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఉంటూ ఇతర పార్టీలకు లబ్ది చేయాలని చూస్తే ప్రజలే గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ పార్టీని మరింత బలోపేతం చేద్దామన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అందరికీ న్యాయం జరుగుతుందన్నారు. సమావేశంలో పార్టీ నాయకులు గయాజుద్దీన్, రాశాద్, మెరుగు రాజు, రాకేష్, మధు తదితరులు పాల్గొన్నారు.

## దశాబ్ది ఉత్సవాలను ఘనంగా జరుపుకుందాం

### -అధికారులకు, ప్రజాప్రతినిధులతో ఎంపిడిఓ

**కంది, జూన్ 1, ప్రభాతవార్త:** ఈ నెల 2వ తారీఖు నుంచి తెలంగాణ అవతరణ దినోత్సవం, దశాబ్ది ఉత్సవాలను ఘనంగా జరుపుకోవాల్సిన అవసరం త్రపి ఒక్కరిపై ఉందని ఎంపిడిఓ కె విశ్వప్రసాద్ పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రమైన కందిలోని మండల పరిషత్ కార్యాలయంలో మండల సమావేశ మందిరంలో ఆయా శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఎంపిడిఓ మాట్లాడుతూ 22వ తేదీ వరకు కొనసాగే దశాబ్ది ఉత్సవాలను రోజుకో కార్యక్రమంతో నిర్వహించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ విజయలక్ష్మి, ఎంపిపి సరళ, జడ్పీటిసి సభ్యులు కొండల్‌రెడ్డి, ఆత్మ కమిటి చైర్మన్ క్రిష్ణగౌడ్, నాయకులు మోహన్‌రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి పుస్తెమెట్టెల బహుకరణ

**కొహెడ/తొగుట, జూన్ 1, ప్రభాతవార్త :** ఉప్పల ఫౌండేషన్ సహకారంతో నిరుపేద వధువుకు పుస్తె మట్టెలు అందజేసినట్లు మాజీ సర్పంచ్ పబ్బతి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. గురువారం మండల కేంద్రానికి చెందిన నిరుపేద వధువు లాస్య వివాహానిమిత్తం పుస్తెమట్టెలు అందించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో గాడిపల్లి నర్సింహ్మారెడ్డి, బక్కోళ్ల హనుమంతరెడ్డి, చిప్ప నర్సింహులు, అంజనేయులు, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

**కొహెడలో..** మండల పరిధిలోని సముద్రాల గ్రామానికి చెందిన వేల్పుల దీప్తి తల్లిదండ్రులు గతంలో మరణించారు. గురువారం దీప్తి వివాహం సుందరగిరి శ్రీ వెంకటేశ్వరస్వామి గుడిలో జరుగగా స్థానిక నాయకులు హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్‌కుమార్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే ఎమ్మెల్యే స్పందించి దీప్తి పెళ్లి ఖర్చుల నిమిత్తం 10 వేల 116, వధువరులకు నూతన వస్త్రాలు స్థానిక నాయకుల ద్వారా అందించి పెద్ద మనసు చాటుకున్నారు. ఈ సందర్బంగా దీప్త బంధువులు ఎమ్మెల్యే సతీష్‌కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తొమ్మిదేళ్లకు దశాబ్ది ఉత్సవాలా ?

### అప్పుల రాష్ట్రంలో ఉత్సవాలు ఎలా ?..

### ఎన్నికల ప్రచారం కోసమే దశాబ్ది ఉత్సవాలు : రమణ



మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు రమణ

**చిన్నశంకరంపేట, మే1, ప్రభాతవార్త :** తొమ్మిదేళ్లకు ఎవరైన దశాబ్ది ఉత్సవాలు జరుపుతారా కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు పోతరాజు రమణ ప్రశ్నించారు. గురువారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్థానిక విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ అప్పులు చేసి గ్రామాలలో చేసిన పనులకు నిధులు ఇవ్వకుండా సర్పంచులను ఇబ్బందులు పెడుతూ, ఇప్పుడు ఉత్సవాల పేరుతో వేల కోట్ల రుపాయలను తగలబెడుతున్నారన్నారు. ప్రజలకు ఇచ్చిన హామిలను అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని, కానీ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, మంత్రులు వేల కోట్లలో ఆస్తులకు వేనకేసుకున్నారని ఆరోపించారు. కేసీఆర్‌కు ఉత్సవాలు చేయడంలో ఉన్న చిత్తశుద్ది ధాన్యం కొనుగోళ్లలో లేదని అన్నారు. విమర్శించారు. ధనిక రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి, ఇప్పుడు ఉత్సవాలు నిర్వహించి బిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయిందని దేశానికి చెప్పడానికే దశాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తున్నారని అన్నారు. తెలంగాణ ప్రజలు ఎవరూ కూడ తృప్తిగా లేరని అన్నారు. కేవలం ఎన్నికలను దృష్టిలో పెట్టుకోని ఈ సంభరాలను నిర్వహిస్తున్నారని విమర్శించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అంజాగౌడ్, వెంకటేశ్, ఉదయ్‌కుమార్, రాజు, స్వామి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు రాయితీ బస్ పాసులు

**పాపన్నపేట, జూన్ 1, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన పాపన్నపేటతో పాటు మండలంలోని కుర్తివాడలో గురువారం దివ్యాంగులకు 50 శాతం రాయితీపై ఆర్టీసి బస్సు బస్ పాసులను పంపిణి చేశారు. డిపో మేనేజర్ రవిచందర్ అసిస్టెంట్ మేనేజర్ వీరబాబుల ఆదేశాల మేరకు దివ్యాంగులకు అందచేసినట్లు ఆర్టీసి సిబ్బంది ప్రభాకర్ బాబు సింగ్‌లు పేర్కొన్నారు.

## అనాధ ఆడబిడ్డ పెళ్లికి మంజులక్క ఆర్థిక సహాయం

**కోహెడ, జూన్1, ప్రభాతవార్త** మండలంలోని సముద్రాల గ్రామానికి చెందిన వేల్పుల అమ్ములు తల్లితండ్రులు చిన్నతనంలోనే మరణించగా ఆమె వివాహానికి వారి కుటుంబ సభ్యులు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆ గ్రామస్థుల ద్వార తెలుసుకున్న సామాజిక సేవకురాలు కర్ణకంటి మంజులరెడ్డి గురువారం రోజున కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామంలోని వెంకటేశ్వర స్వామి దేవాలయంలో వారి వివాహానికి హాజరై ఆర్థిక సహాయంగా రూ 10వేలు అందజేశారు. అనంతరం నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న తమకు సహాయం అందించిన మంజులరెడ్డికి అమ్ములు కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంజులక్క సభ్యులు ఏగూరి రవిందర్‌రెడ్డి, అవినాష్‌గౌడ్, పొన్నాల అశోక్, సంగ శేఖర్, అజయ్, సాయి, రాజుతో పాటు గ్రామస్థులు చింతకింది సింగరయ్య, వేల్పుల భాస్కర్, వేల్పుల వెంకటయ్య, కాత లింగయ్య, కొండని సతీష్, బాబు పాల్గొన్నారు.



ఆర్థిక సహాయం అందజేసిన మంజూలరెడ్డి

## మున్సిపల్ ఎన్నికలపై తాత్సారం ఎందుకు?

### సిసిఐ రాష్ట్ర కార్యదర్శి సాంబశివరావు



సిఎం కేసిఆర్, మంత్రి కేటిఆర్‌లకు వినతి పత్రం పంపుతున్న దృశ్యం

**జహీరాబాద్, జూన్ 1, ప్రభాతవార్త:** జహీరాబాద్ మున్సిపల్ ఎన్నికలు నిర్వహించకుండా తాత్సారం చేయడం ఎందుకని, ఎన్నికలు నిర్వహించకుండా దశాబ్ది ఉత్సవాలు ఏమిటని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు తెలంగాణ ప్రభు త్వాన్ని ప్రశ్నించారు. హైద్రాబాద్‌లోని హిమాయత్‌నగర్‌లో సిపిఐ సంగారెడ్డి జిల్లా కార్యదర్శి సయ్యద్ జలాలుద్దీన్‌తో కలిసి సాంబశివరావు మాట్లాడుతూ జహీరాబాద్ మున్సిపల్ పాలకవర్గం కాల పరిమితి 2018 లోనే పూర్తయిందని గుర్తు చేశారు. జహీరాబాద్ పట్టణ శివారు గ్రామాలైన పస్తాపూర్, రంజోల్, చిన్న హైద్రాబాద్, హోతి, అల్లీపూర్ గ్రామాలను జహీరాబాద్ మున్సిపాలిటీలో విలీనం చేశారని, తమ గ్రామాన్ని మున్సిపాలిటీలో విలీనం చేయవద్దంటూ హోతి గ్రామ ప్రజలు కోర్టును ఆశ్రయించారని పేర్కొన్నారు. హోతి గ్రామాన్ని సైతం మున్సిపాలిటీలో కలుపుతూ ఎన్నికలు నిర్వహించాలని 27 జనవరి 2022న రాష్ట్ర ఎన్నికల కమీషన్ రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశించినా నేటికి ఎన్నికలు నిర్వహించకుండా దశాబ్ది ఉత్సవాల నిర్వ హణకు ఆరాట పడటం ఏమిటని ప్రశ్నించారు. తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి మున్సిపల్ ఎన్నికలను నిర్వహించి పట్టణ అభివృద్దికి చొరవ చూపాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు, రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావులకు లేఖ పంపామని సాంబశి వరావు పేర్కొన్నారు.

## లింగాయత్ మహార్యాలీని జయప్రదం చేయాలి

### -రాష్ట్రీయ బసవదళ్ రాష్ట్ర అధ్యక్షులు శంకర్‌పాటిల్



మహార్యాలీ గోడపత్రికను ఆవిష్కరిస్తున్న లింగాయత్ బాధ్యుల దృశ్యం

**జహీరాబాద్, జూన్ 1, ప్రభాతవార్త:** ఈ నెల 4వ తారీఖున హైద్రాబాద్‌లోని ఎగ్జిబీషన్ గ్రౌండ్‌లో 70 సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించే లింగాయత్ సమాజన మహార్యాలీని జయప్రదం చేయాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని రాష్ట్రాయ బసవదళ్ రాష్ట్ర అధ్యక్షులు శంకర్‌పాటిల్ అన్నారు. గురువారం పట్టణంలోని బసవ మండపంలో లింగాయత్ సమాజ్ నాయకులతో కలిసి మహార్యాలీ గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సంరద్బంగా ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో శంకర్ పాటిల్ మాట్లాడుతూ మహాత్మా బసవేశ్వరుడు సమాజానికి అందించిన బోఉధనలు, ప్రవచనాలు అందరికి తెలియచేయాలన్న ఉద్దేశంతో మహార్యాలీని నిర్వహిస్తున్నామన్నారు. లింగాయత్‌లు ఎదుర్కొంటున్న సమస్యలను మహార్యాలీలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తెలియచేయనున్నామన్నారు. జాతీయ స్థాయిలో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలలో ప్రవేశం కొరకు తెలంగాణ రాష్ట్రంలోని లింగాయత్‌లను ఓబిసిలుగా గుర్తించాలని కేంద్ర ప్రభుత్వానికి కోరనున్నట్లు వివరంచారు. రాష్ట్రంలో లింగాయత్ కార్పోరేషన్‌ను ఏర్పాటు చేసి నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. రాజకీయాల్లో జనాభాకు అనుగుణంగా ప్రాధాన్యత కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో జహీరాబాద్ లింగాయత్ సమాజన కార్యదర్శి రేకుల్గి సుభాష్, నాయకులు బస్వరాజ్ మడపతి, పట్టణ అధ్యక్షులు డాక్టర్ శరణప్ప, నారాయణఖేడ్ అధ్యక్షులు నగేష్, సచిన్ తదితరులు పాల్గొన్నారు.

## విగ్రహ ప్రతిష్టాపన పూజల్లో రాజు



పూజల్లో పాల్గొన్న రాజును సన్మానిస్తున్న ఆలయ కమిటి బాధ్యుల దృశ్యం

**సదాశివపేట, జూన్ 1, ప్రభాతవార్త:** మండలంలోని ఆరూర్ గ్రామంలో కొనసాగుతున్న శ్రీ హరిహర బంధావన క్షేత్రం శ్రీ వెంకటేశ్వర స్వామి, శ్రీ కాలభైరవ స్వామి దేవాలయ విగ్రహ ప్రతిష్టాపన, మహా కుంభాభిషేకం మహోత్సవ కార్యక్రమాల్లో బిఆర్ఎస్ రాష్ట్ర నేత, పిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ పులిమామిడి రాజు పాల్గొని స్వామి వార్లకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న పులిమామిడి రాజును ఆలయ కమిటి బాధ్యులు సాదరంగా ఆహ్వానించి ఘనంగా సన్మానించి తీర్థ ప్రసాదాలు అందచేశారు. ఆలయానికి పులిమామిడి రాజు 2 లక్షల రూపాయలతో పేయింటింగ్ పనులు చేయించారని కొనియాడారు. నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా ఉండేలా దీవించాలని భగవంతుడిని వేడుకున్నట్లు రాజు వివరించారు. బిఆర్ఎస్ నాయకులు, పిఎంఆర్ యువసేన నాయకులు పాల్గొన్నారు.

## క్రీడాకారులను సన్మానించిన : ఎమ్మెల్యే రసమయి



క్రీడాకారులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే రసమయి

**బెజ్జంకి, జూన్ 1, ప్రభాతవార్త:** ఇటీవల రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన సిఎం కప్ క్రీడా పోటీల్లో జిల్లా స్థాయిలో జరిగిన హ్యాండ్ బాల్ పోటీల్లో మండలానికి చెందిన జట్టు ద్వితీయ బహుమతి సాధించగా గురువారం ఎంపిడిఓ కార్యాలయ అవరణలో క్రీడాకారులను ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ శాలువాలతో సన్మానించి అభినందించారు. అనంతరం అయన మాట్లాడుతూ గ్రామీణ యువతలో ఎంతో మంది నైపుణ్యం కలిగిన క్రీడాకారులను ప్రోత్సహిస్తూ వారిలో ప్రతిభకు మరింత పదును పెట్టేవిధంగా సిఎం కెసిఆర్ రాష్ట్రంలో క్రీడలను ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు పాకాల మహిపాల్‌రెడ్డి, దుంబల మహేందర్‌రెడ్డి, లక్ష్మన్, ఎల శేఖర్‌బాబు, బోనగిరి శ్రీనివాస్, వంగల నరేష్, లింగాల వెంకటేష్, ఘనపురం తిరుపతి, ఇంచార్జి ఎంపిడిఓ అంజయ్య, ఎంపివో విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## రైతుతో హరీష్‌రావు సరదాగా సంభాషణ

**సిద్దిపేట రూరల్, జూన్ 1, ప్రభాతవార్త:** నారాయణరావుపేట మండల పరిధిలోని మాటిండ్ల గ్రామంలో గురువారం పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలకు విచ్చేసిన మంత్రి హరీష్‌రావు భోజనం సమయంలో అదే గ్రామానికి చెందిన కిషన్ అనే వ్యక్తితో కొద్ది సేపు చిట్ చాట్ చేశారు. నేను మంచిగా పని చేస్తున్నానా లేదా నాకెన్ని మార్కులు వేస్తావ్ కిషన్ అంటూ ఆత్మీయంగా పలకరించారు. గ్రామంలో ఇంకా ఏమైనా పనులు మిగిలిపోయయని..? జనం అడగంది నేను చేయంది ఏమైన ఉందా అని ప్రశ్నించగా అన్ని పనులు పూర్తి చేసినవు ఏమి మిగిలి పోలేదని కిషన్ బదులు ఇచ్చారు. ఎమ్మెల్యేగా పనులు చేస్తున్నాన లేదా ప్రజలు ఎమంటున్నారని ప్రశ్నించగా చక్కగా పని చేస్తున్నావని తెలిపారు. మాటిండ్లలో నాకు వందకు ఎంత మంది ఓట్లు వేస్తారని ప్రశ్నించగా వందకు వంద ఓట్లు నీకే వేస్తారని కిషన్ తెలుపగా పార్టీ శ్రేణులు, హరీష్‌రావు హర్షం వ్యక్తం చేశారు.



రైతుతో చిట్ చాట్ చేస్తున్న మంత్రి హరీష్‌రావు



రుణుక ఎల్లమ్మ తల్లి ఆలయ గజస్థంభ స్థాపనలో పాల్గొన్న నాగేష్

## ఘనంగా గజస్థంభం ప్రతిష్టాపన పూజాలు

**సదాశివపేట, జూన్ 1, ప్రభాతవార్త:** మండలంలోని మద్దికుంట గ్రామం లో గురువారం శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయ ఆవరణలో గజస్థంభం ప్రతిష్టాపన పూజా కార్యక్రమాలు భక్తి శ్రద్దలతో ఘనంగా జరుపుకున్నారు. గజస్థంభం ప్రతిష్టాపన కార్యక్రమానికి బిఆర్ఎస్ రాష్ట్ర నేత ఆత్మకూరు నాగేష్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పూజా కార్యక్రమాలకు గ్రామస్థులతో పాటు పరిసర గ్రామాల నుంచి భక్తు లు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకున్నారు.

## నేడు తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు జెండావిష్కరణ

**నర్సాపూర్, జూన్ 1. ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం అధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాల సందర్బంగా నేడు జూన్ 2 న శుక్రవారం తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలను జెండావిష్కరణలతో ప్రారంభం కానుంది. ఈమేరకు శుక్రవారం ఉదయం నర్సాపూర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి చేతుల మీదుగా జెండావిష్కరణ చేయనున్నట్లు మండల బిఆర్ఎస్ అధ్యక్షులు బోగ చంద్ర శేఖర్ తెలిపారు. అంతేగాక తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో బాగంగా మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో జెండాల ఆవిష్కరణ కార్యక్రమాలను నిర్వహిస్తారని ఆయన తెలిపారు. ఈజెండావిష్కరణ కార్యక్రమాలకు ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.

## పుస్తె మెట్టెలను అందజేసిన రఘువీరారెడ్డి

**కొల్చారం, జూన్1 ప్రభాతవార్త:** ఇద్దరు పేదింటి ఆడబిడ్డల వివాహానికి బీజేపీ రాష్ట్ర నాయకులు రఘువీరారెడ్డి గురువారం పుస్తె మెట్టెలను అందజేశారు. మండల పరిధిలోని పైతర గ్రామానికి చెందిన బేగరి లింగయ్య, భూమమ్మ దంపతుల కుమార్తె నాగరాణి, కొల్చారం గ్రామానికి చెందిన మ్యాదరి కృష్ణ, సుశీల దంపతల కుమార్తె కల్పనల వివాహానికి బీజేపీ రాష్ట్ర నాయకులు రఘువీరారెడ్డి పుస్తె మెట్టెలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు పాతూరి దయాకర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి కన్నయ్య, బూత్ అధ్యక్షులు సురేష్, సంతోష్, జిల్లా ఐటీ కోకన్వీనర్ భాస్కర్, పాల్వంచ కృష్ణాగౌడ్, మండల నాయకులు రమేష్, నాగరాజు, భిక్షపతి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాన్ని దర్శించుకున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి



అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

**వెల్దుర్తి, జూన్1 ప్రభాతవార్త:** మండల పరిధిలోని దామరాంచ గ్రామంలో గౌడ కులస్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో రేణుక ఎల్లమ్మ జమదగ్ని దేవాలయాన్ని నిర్మించారు. ఇందులో భాగంగా గత నాలుగు రోజుల నుండి భక్తులు వివిధ కార్యక్రమాలను చేపట్టారు. ఇందులో భాగంగా గురువారం రేణుక ఎలమ్మ జమదగ్ని విగ్రహ ప్రతిష్ట, కళ్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వేద బ్రాహ్మణుల మంత్రోచ్చరణల మధ్య కళ్యాణోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పరిసర ప్రాంత ప్రజలు విశేషంగా పాల్గొని అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించి పసుపు, కుంకుమలతో ప్రత్యేక పూజలు చేశారు. నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి ఆలయాన్ని సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయాలు ప్రశాంతతకు నిలయాలని, ప్రజలు ఆధ్యాత్మిక చింతనను అలవరుచుకోవాలన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

దామరాంచ గ్రామానికి చెందిన జైపాల్‌రెడ్డికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన 26 వేల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కును పంపిణీ చేసిన ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ సునితా లక్ష్మారెడ్డిలు అందజేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల అభ్యున్నతికి ఎంతో కృషి చేస్తుందని, ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు ఆపన్న హస్తంలా ఆదుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, సర్పంచి విజయ్‌భాస్కర్‌రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, దుర్గారెడ్డి, శేక్‌రెడ్డి, దుర్గాగౌడ్, లక్ష్మాగౌడ్, రాజాగౌడ్ పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి



వినోద్ కుమార్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

**వెల్దుర్తి, జూన్1 ప్రభాతవార్త:** ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు వినోద్ కుమార్‌కు సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మైపాల్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరికెల వెంకటేశంలు గురువారం ఆయన నివాసంలో వితనిపత్రం సమర్పించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతం, విద్యా రంగ, ఉపాధ్యాయల సమస్యలను వెంటనే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు ఎక్కువగా 1 నుండి 5వ తరగతి ఒకరు లేదా ఇద్దరు ఉపాధ్యాయులతో నడుస్తున్నాయన్నారు. ఐదు తరగతులకు ఎనిమిది సబ్జెక్టులు ఉండటంతో విద్యార్థులకు నాణ్యమైన గుణాత్మక విద్య కొఠారి కమీషన్ సూచనల మేరకు ఎలా అందుతుందన్నారు. ఉన్నత స్థాయిలో విద్యార్థులు రాణించాలంటే విద్యార్థుల సంఖ్యతో సంబంధం లేకుండా ప్రతి ప్రాథమిక పాఠశాలకు ఇద్దరు ఉపాధ్యాయుల ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సూర్య రాజాగౌడ్ నియామకం పట్ల హర్షం

**టేక్మాల్, జూన్ 1 ప్రభాతవార్త:** టేక్మాల్ మండల రైతు సమన్వయ కమిటీ అధ్యక్షునిగా అచ్చన్నపల్లి సూర్య రాజాగౌడ్‌ను నియమించడం పట్ల టేక్మాల్ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. గురువారం టేక్మాల్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పార్టీ, అందోల్ ఎమ్మెల్యే క్రాంతికిరణ్ నిర్ణయాలను స్వాగతిసున్నామన్నారు. అందరిని కలుపుకు పోయో ప్రతి కార్యకర్తలను, నాయకులను తాము ఆహ్వానిస్తున్నామన్నారు. మండల పార్టీ అధ్యక్షులు వీరప్ప, ఎంపిపి అధ్యక్షురాలు స్వప్న సహకార సంఘ చైర్మెన్ యశ్వంత్‌రెడ్డి, నాయకులు భాస్కర్, సిద్దయ్య, అవినాష్, సర్దార్, సాయిలు, మొగులయ్య, రమేష్, బసంత్‌రావు, కిషన్, మాణిక్యం, మాణయ్యలున్నారు.